# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 236 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 16 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 236 16-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## 'ఎక్సైజ్ సురక్ష'తో నకిలీ మద్యానికి చెక్

సీఎం చంద్రబాబు చేతుల మీదుగా యాప్ ఆవిష్కరణ

మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్‌తో మందు ఒరిజినలా? కాదా? మనమే చెక్ చేసుకోవచ్చు

కొన్నది అసలు మద్యమో, నకిలీదో వెంటనే తెలిసిపోతుంది



వివరాలు 3లో..

## పొదుపు పండుగ వేడుకలకు
# ప్రధాని మోదీ రాక



- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ
- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ
- వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని అంచనా.**

కర్నూలు అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ క్రమంలో ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి విచ్చేయనున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగస్వామ్యమైంది. మండల

- తరువాయి 2లో..



## ప్రధాని పర్యటనను
# విజయవంతం చేద్దాం

### సీఎం చంద్రబాబు

రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న మోదీ



అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్

- తరువాయి 2లో..

## చిత్తడి నేలలను అనుసంధానిస్తూ
# భారీ పర్యాటక ప్రాజెక్టులు

- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ఉప ముఖ్యమంత్రి పవన్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం
- కీలక నిర్ణయాలు ప్రకటించిన పవన్ కల్యాణ్
- రాష్ట్రంలో 16 చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ
- కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న పవన్ కల్యాణ్



అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలో జరిగిన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో కీలక నిర్ణయాలను ప్రకటించారు.

**రాష్ట్రంలో 16 చిత్తడి నేలల గుర్తింపు**

రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 16 చిత్తడి నేలలను అధికారికంగా గుర్తించే ప్రక్రియ ప్రారంభమైందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. దేశ దక్షిణ భారత చరిత్రలో ఇదే మొదటిసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలు గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు.

**సోంపేటలో ఎకో టూరిజం కారిడార్**

సోంపేట, తవిటి మండలాల పరిధిలో ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర చిత్తడి నేలలను అనుసంధానిస్తూ పర్యాటక కారిడార్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎకో టూరిజాన్ని ప్రోత్సహించి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు.

**పక్షి సంరక్షణ కేంద్రాలు**

అనంతపురం జిల్లాలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రం చిత్తడి నేలల్లో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు

- తరువాయి 2లో..

## పథకాల అమలు తీరు తెలుసుకునేందుకు
## నవంబర్ నుంచి
# క్షేత్రస్థాయిలో పర్యటిస్తా..

- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామన్న చంద్రబాబు
- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని వెల్లడి
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరును తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో పరిశీలిస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్‌బ్యాక్ వివరాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను

- తరువాయి 2లో..

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి
# గూగుల్ రాక...

- అందరం గర్వపడాల్సిన సమయం: మంత్రి లోకేశ్
- విశాఖలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్
- భారత చరిత్రలోనే ఇది అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ అన్న మంత్రి లోకేశ్
- ప్రాజెక్టు ద్వారా 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- గూగుల్ రాకుండా వైసీపీ నేతలు మెయిల్స్ పెట్టారని ఆరోపణ
- రాబోయే రోజుల్లో ప్రతివారం ఒక కొత్త ప్రాజెక్టు ప్రకటన ఉంటుందని వెల్లడి



అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ

- తరువాయి 2లో..

## గోవా మాజీ సీఎం రవి నాయక్
# హఠాన్మరణం..

## ప్రధాని మోదీ సంతాపం

- గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సీనియర్ నేత
- రవి నాయక్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి
- గోవాకు ఆయన సేవలు చిరస్మరణీయమన్న సీఎం ప్రమోద్ సావంత్
- రెండు సార్లు ముఖ్యమంత్రిగా, ఒకసారి ఎంపీగా పనిచేసిన రవి నాయక్
- నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో క్రియాశీల పాత్ర



గోవా రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ సీఎం రవి నాయక్ ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా గోవా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన రవి నాయక్ మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

- తరువాయి 2లో..

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు
# కేటాయించండి..

- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- ఉదయ్ పూర్ లో అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో 2వ రోజు జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ఏపీ ప్రతిపాదనలు సమర్పించిన మంత్రి కందుల దుర్గేష్
- తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని అభ్యర్థన
- త్వరలోనే తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేస్తామని కేంద్రం హామీ
- మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం వేసిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



ఉదయ్ పూర్ : గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్ లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన

- తరువాయి 2లో..

## కర్నూలులో జోరుగా ప్రధాని
# పర్యటన ఏర్పాట్లు

సహచర మంత్రులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం



అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు కర్నూలు పర్యటన సందర్భంగా జరుగుతున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## స్వతంత్ర పాలస్తీనాతోనే!

మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు.

ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది. గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం.

తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్.. తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు' అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్.. ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే.. శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా.. తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

## పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..

స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జీఎస్టీ సంస్కరణలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. వివిధ విద్యా సంస్థల్లో జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా విస్తృతంగా పాల్గొన్నారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో, ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు, మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతం 90 వేలకు పైగా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమం విజయవంతం అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని పాల్గొననున్న భారీ బహిరంగ సభను అంతే విజయవంతం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదులుకుని, పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీగా ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. సుమారు 1800 మంది పోలీసు బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

### ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం

ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను, ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

### రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా, రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

### అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:

విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు - శంకుస్థాపన - రూ. 2886 కోట్లు
ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - శంకుస్థాపన - రూ. 4922 కోట్లు
కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ - శంకుస్థాపన - రూ. 493 కోట్లు
పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - శంకుస్థాపన - రూ. 184 కోట్లు
సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి -శంకుస్థాపన - రూ. 964 కోట్లు
రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు ప్రారంభం - రూ. 82 కోట్లు
కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు ప్రారంభం - రూ. 286 కోట్లు
కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం - రూ. 70 కోట్లు
గుడివాడ-నూజెండ్ల వద్ద 4-లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం - రూ. 98 కోట్లు
కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు ప్రారంభం - రూ. 13 కోట్లు
పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం - రూ. 593 కోట్లు
నిమ్మకూరులోని %దీజూ%లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం - రూ. 362 కోట్లు
చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం - రూ. 200 కోట్లు
కొత్తవలస %-%కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం - రూ. 546 కోట్లు
శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం - రూ. 1730 కోట్లు

### ప్రధాని పర్యటన ఇలా...:

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు విమానాశ్రయానికి ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీకి తిరుగు పయనమవుతారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

ఒప్పందమని ఆయన అన్నారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. రేపటి పర్యటనలో ప్రధాని మోదీ రూ.13 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. కర్నూలులో జరిగే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమిలోని మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టులు

చేయనున్నట్లు చెప్పారు. అరుదైన పక్షి జాతుల సంరక్షణతోపాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటాయని తెలిపారు.

### కొల్లేరు సరస్సు పరిరక్షణపై దృష్టి

రాష్ట్రంలోనే అతిపెద్ద రాంసర్ గుర్తింపు పొందిన కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీ' ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అటవీ శాఖకు పవన్ కల్యాణ్ సూచించారు.

### చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు వేగవంతం

రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు జరుగుతోందని తెలిపారు. వీటిలో 99.3 శాతం నేలలకు డిజిటల్ గుర్తింపు పూర్తయిందని, ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు పూర్తి చేయాలని ఆదేశించారు.

### పర్యావరణ పరిరక్షణే భావితరాల భవిష్యత్తు

"చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. ఇవి భూగర్భ జలాల నిల్వ, వర్షాకాల ప్రవాహ నియంత్రణ, జీవ వైవిధ్య పరిరక్షణకు కీలక పాత్ర పోషిస్తాయి. అదే సమయంలో ఎకో టూరిజం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది" అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబర్ నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తా..

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### వన్ గవర్నమెంట్ - వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్తస్థాయిని అంచనా వేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని ముఖ్యమంత్రి సూచించారు.

### సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక...

మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు. "గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు. గూగుల్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్లో కీలక సవరణలు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంపూర్ణ సహకారం అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత వేగంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని అన్నారు.

### గత వైసీపీ ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వంపై ఈ సందర్భంగా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఆ సంస్థకు వ్యతిరేకంగా మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు. వారి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదని, పెట్టుబడిదారులు భయపడి పారిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ప్రతి వారం ఒక కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

## గోవా మాజీ సీఎం రవి నాయక్ హఠాన్మరణం..

రవి నాయక్ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "గోవా మంత్రి రవి నాయక్ జీ మరణవార్త నన్ను కలచివేసింది. అనుభవజ్ఞుడైన పరిపాలనాదక్షుడిగా, గోవా అభివృద్ధికి పాటుపడిన అంకితభావం గల ప్రజాసేవకుడిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారు. ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కూడా రవి నాయక్ మృతిపై సంతాపం ప్రకటించారు. "మా సీనియర్ నేత, కేబినెట్ మంత్రి రవి నాయక్ మరణం తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రిగా, మంత్రిగా అనేక కీలక శాఖల్లో ఆయన దశాబ్దాల పాటు అందించిన సేవలు రాష్ట్రంపై చెరగని ముద్ర వేశాయి. ఆయన నాయకత్వం, వినయం, ప్రజా సంక్షేమానికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పేర్కొన్నారు.

### రవి నాయక్ రాజకీయ ప్రస్థానం

రవి నాయక్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1980లలో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ)తో ప్రారంభించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి కీలక నేతగా ఎదిగారు. ఆయన రెండుసార్లు గోవా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో, ఆ తర్వాత 1994లో సీఎంగా పనిచేశారు. 1998 నుంచి 1999 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా సేవలందించారు. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. ప్రమోద్ సావంత్ నేతృత్వంలోని ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో బలమైన సంబంధాలు కలిగిన నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

## ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి..

అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## కర్నూలులో జోరుగా ప్రధాని పర్యటన ఏర్పాట్లు

పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బృందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి గారు ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు. తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు

# బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేద్దాం

## ప్రజలంతా సహకరించాలి : ఎమ్మెల్యే అయితాబత్తుల



**అమలాపురం అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జనవరి నెలలో ఎస్. యానం బీచ్ లో నిర్వహించే సంక్రాంతి బీచ్ ఫెస్టివల్ కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశం బుధవారం ఎస్ యానం బీచ్ ఆవరణలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి సంక్రాంతి పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు ఈ ఉత్సవాలకు హాజరవుతారని, వీటికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని గౌరవ ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా వివరించారు. గ్రామ ప్రజలంతా సహకరించి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ కలెక్టర్ గారు హాజరై బీచ్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ రావిరాల, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఆర్డీఓ మాధవి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, పలచోళ్ల పద్మనాభం, దంగేటి చిట్టిబాబు, అయితాబత్తుల రాజశేఖర్, ఇసుకపట్ల రఘుబాబు, పొలమూరి ధర్మపాల్ తదితరులు పాల్గొన్నారు



# టెక్ విప్లవానికి చంద్రబాబు నాయుడు శ్రీకారం:

## ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)౦౦**

ఏపీలో సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఆనందరావు గారు అన్నారు. గూగుల్ అడుగుతో విశాఖపట్నం టెక్ హబ్, ఏఐ, డిజిటల్ సిటీగా ప్రపంచ పటంలో స్థానం పొందనుందన్నారు. విశాఖ ఏఐ సిటీగా మారితే, ఏపీ డిజిటల్ ఇండియాలో మార్గదర్శకం అవుతుందన్నారు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ తీసుకురావడంతో ఆ నగరం అభివృద్ధి చెందడానికి చంద్రబాబు దూరదృష్టి ఉత్తమ ఉదాహరణ అన్నారు.







**ఆంధ్ర ప్రదేశ్ ఎంఎస్ఎమ్ఈ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గోదావరి భవనంలో నిర్వహిస్తున్న వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు మరియు అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు**

# ఎన్నికల్లో పోటీ చేయట్లేదు..

## ప్రశాంత్ కిశోర్ సంచలన ప్రకటన

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్
- పార్టీ సంస్థాగత పనులకే పరిమితం అవుతానని స్పష్టీకరణ
- తేజస్వి యాదవ్ కంచుకోట రాఘోపూర్‌పై పీకే పూర్తిస్థాయి గురి
- అమేథీలో రాహుల్‌కు పట్టిన గతే తేజస్వికి పడుతుందని వ్యాఖ్య
- కులం చూసి ఓటేయొద్దంటూ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ హితవు




ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) సంచలన ప్రకటన చేశారు. నవంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ప్రకటించారు. అయితే, ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా తేజస్వి కంచుకోట అయిన రాఘోపూర్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. "నేను పోటీ చేయను. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయం. పార్టీ విస్తృత ప్రయోజనాల కోసం నేను ప్రస్తుతం చేస్తున్న సంస్థాగత పనులనే కొనసాగిస్తాను" అని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పీకే పోటీ చేస్తారంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడింది. అయితే, ఎన్నికల బరిలో లేకపోయినా తన పోరాటం తేజస్విపైనే అని పీకే పరోక్షంగా చాటారు. అక్టోబర్ 11న తేజస్వి యాదవ్ సొంత నియోజకవర్గమైన రాఘోపూర్‌లోనే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమేథీలో రాహుల్ గాంధీని ఎలా ఓడించారో, రాఘోపూర్‌లో తేజస్వి యాదవ్‌ను కూడా అంతకంటే గట్టిగా ఓడిస్తాం" అని శపథం చేశారు. పాట్నాకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నియోజకవర్గంలో పర్యటించిన పీకేకు స్థానిక మద్దతుదారులు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మమేకమైన ప్రశాంత్ కిశోర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన రోడ్లు, పాఠశాలలు, కనీస సౌకర్యాలు లేవని ప్రజలు ఫిర్యాదు చేయడంతో, ఆయన స్థానిక ఎమ్మెల్యే పనితీరును తీవ్రంగా విమర్శించారు. "కేవలం కులాన్ని చూసి తప్పుడు వ్యక్తికి ఓటు వేస్తున్నారు. మీ ఎమ్మెల్యే రెండుసార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఎప్పుడైనా మీ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగలిగారా?" అని గ్రామస్థులను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ప్రశ్నించారు. చాలామంది తేజస్వి యాదవ్‌ను కలవడం కూడా సాధ్యం కాదని చెప్పడం గమనార్హం. ఈసారి తేజస్వి మరో స్థానం నుంచి కూడా పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోందని కూడా పీకే పేర్కొన్నారు.

# పంచాయతీ పరిపాలన వ్యవస్థలో సంస్కరణలు

## చేపట్టిన గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులకు కృతజ్ఞతలు

**పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలం**

**10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తేజాన్నిచ్చారు**

**ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్**



**అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. ఈ రోజు సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారితో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రివర్యులు స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ఏపీ హైకోర్టుకు వస్తున్న ముగ్గురు న్యాయమూర్తులు

**ఇద్దరు న్యాయమూర్తులు మానవేంద్రనాథ్ రాయ్, రమేశ్ ఏపీకి చెందిన వారే**

**పశ్చిమ బెంగాల్ కు చెందిన జస్టిస్ సుభేందు సామంత తొలిసారిగా ఏపీకి**

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**




**అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ దొనాడి రమేశ్, జస్టిస్ సుభేందు సామంత ఏపీ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ నిన్న అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. వీరి రాకతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కి చేరనుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్. గవాయ్ నేతృత్వంలోని కొలీజియం ఆగస్టు 25న సమావేశమై ఈ ముగ్గురు న్యాయమూర్తులను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. ఆ సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

**జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్**

గుజరాత్ హైకోర్టు నుంచి ఏపీ హైకోర్టుకు బదిలీ అయిన జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం వాసి. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన 1964 మే 21న నరహరిరావు, విజయలక్ష్మీ దంపతులకు జన్మించారు. విశాఖలోని సెయింట్ అలోసియస్ పాఠశాలలో చదివిన ఆయన, ఎంవీపీ లా కాలేజీ నుంచి న్యాయశాస్త్రం పూర్తిచేశారు. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో రిజిస్ట్రార్ జనరల్‌గా (ఆర్జీ) పనిచేసిన ఆయన, హైకోర్టు విభజన సమయంలో కీలక పాత్ర పోషించారు. 2019లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన, గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లి 2023 నవంబర్ 2న బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు తిరిగి మాతృ హైకోర్టుకు చేరుతున్నారు.

**జస్టిస్ దొనాడి రమేశ్**

అలహాబాద్ హైకోర్టు నుంచి బదిలీపై వస్తున్న జస్టిస్ రమేశ్ స్వస్థలం చిత్తూరు జిల్లా మదనపల్లె సమీపంలోని కమ్మపల్లి. ఆయన 1965 జూన్ 27న జన్మించారు. తిరుపతిలో విద్యాభ్యాసం చేసి, నెల్లూరు వీఆర్ లా కాలేజీ నుంచి లా డిగ్రీ పొందారు. 1990లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి, ప్రభుత్వ న్యాయవాది, సర్వశిక్షా అభియాన్ స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు. 2020 జనవరి 13న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి, తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు.

**జస్టిస్ సుభేందు సామంత**

కోల్ కతా హైకోర్టు నుంచి బదిలీ అయిన జస్టిస్ సుభేందు సామంత పశ్చిమ బెంగాల్ కు చెందినవారు. 1971 నవంబర్ 25న జన్మించిన ఆయన, కోల్ కతా విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు. తమ్లుక్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా వృత్తి ప్రారంభించి, తరువాత న్యాయాధికారిగా పలు జిల్లాల్లో సేవలందించారు. కోల్ కతా సిటీ సెషన్స్ కోర్ట్ చీఫ్ జడ్జిగా కూడా పనిచేశారు. 2022 మే 18న కోల్ కతా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2024 ఏప్రిల్ 28న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీం గ్రీన్ సిగ్నల్..

## కానీ ఓ షరతు!

**ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతి**

**ఈ నెల 18 నుంచి 21 వరకు మాత్రమే అవకాశం**

**అక్రమంగా తరలించే టపాసులతోనే ఎక్కువ నష్టమని వ్యాఖ్య**

**ఎన్‌సీఆర్ బయటి నుంచి టపాసుల రవాణాపై పూర్తి నిషేధం**

**వాయు నాణ్యతను పర్యవేక్షించి నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**న్యూఢిల్లీ అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో టపాసుల వినియోగంపై సుప్రీంకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ హితమైన గ్రీన్ క్రాకర్స్‌ను పరిమితంగా కాల్చుకునేందుకు అనుమతినిస్తూ, ఈ నెల 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు వెసులుబాటు కల్పించింది. అయితే, ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోకి బయటి ప్రాంతాల నుంచి టపాసులను తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "బయటి నుంచి అక్రమంగా తరలించే టపాసుల వల్లే పర్యావరణానికి ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. మనం పర్యావరణంతో రాజీ పడకుండా, సంయమనంతో కూడిన సమతుల్య విధానాన్ని అనుసరించాలి" అని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. తక్కువ ముడిసరుకులతో, ధూళిని తగ్గించేలా తక్కువ ఉద్గారాలను వెలువరించే వాటిని "గ్రీన్ క్రాకర్స్"గా పరిగణిస్తారు. ప్రస్తుతం తాము ఇచ్చిన ఆదేశాలు కేవలం తాత్కాలిక చర్య మాత్రమేనని కోర్టు స్పష్టం చేసింది. నిర్దేశించిన నాలుగు రోజుల్లో ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలోని వాయు నాణ్యత సూచీని నిరంతరం పర్యవేక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించింది. దీనిపై సమగ్ర నివేదికను తమకు సమర్పించాలని సూచించింది. ఈ నివేదిక ఆధారంగా భవిష్యత్తులో తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# 'ఎక్సైజ్ సురక్ష'తో నకిలీ మద్యానికి చెక్

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా యాప్ ఆవిష్కరణ

**అమరావతి అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్‌తో మందు ఒరిజినలా? కాదా? మనమే చెక్ చేసుకోవచ్చు కొన్నది అసలు మద్యమో, నకిలీదో వెంటనే తెలిసిపోతుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. కల్తీ మద్యాన్ని గుర్తించి, దాని బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో ఒక సరికొత్త మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులే స్వయంగా తాము కొనుగోలు చేసిన మద్యం అసలైనదో కాదో సులభంగా తెలుసుకునే వీలు కలుగుతుంది. ఇకపై రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిబంధన విధించింది. మద్యం కొనుగోలు చేసినవారు తమ స్మార్ట్‌ఫోన్‌లోని 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. స్కాన్ చేసిన వెంటనే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. దీని ద్వారా అది ప్రభుత్వ అనుమతి పొందిన అసలైన మద్యమా లేక నకిలీదా అనేది స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ టెక్నాలజీతో కల్తీ మద్యం దందాను సమూలంగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించనట్లు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక సూచీలు ఏర్పాటు చేయాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హెూలోగ్రామ్, ప్రామాణికతను తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో రోజువారీ మద్యం విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్‌ను నమోదు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలి. తనిఖీ వివరాలను అక్కడ ఉన్న రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుండి మద్యం అందిన తర్వాత కనీసం 5 శాతం సీసాలను స్కాన్ చేయాలి. నకిలీ మద్యాన్ని గుర్తిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం గుర్తిస్తే లైసెన్స్ రద్దు చేసి, తదుపరి విచారణ చర్యలు చేపట్టాలి. నకిలీ మద్యంపై ఫిర్యాదు చేసేందుకు పర్యవేక్షణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావాలి. ఫిర్యాదులను కూడా ఇరవై నాలుగు గంటల్లోనే విచారించి నివేదించాలి. కాగా, 'ఎక్సైజ్ సురక్ష' యాప్ వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని బార్లు, వైన్ షాపుల వద్ద 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ఈ చర్యల ద్వారా వినియోగదారుల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నకిలీ మద్యం మాఫియాకు చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**వి ఆర్ పురం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
మండలంలోని అబ్దుల్ కలాం స్కూల్ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం స్కూల్ వి ఆర్ పురంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ యం. రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని ఆయన తరచుగా చెప్పేవారని గుర్తు చేశారు. భారతదేశ క్షిపణి, అణు కార్యక్రమాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని, 'భారతదేశ క్షిపణి మనిషి' అనే మారుపేరును సంపాదించారని కొనియాడారు. డాక్టర్ కలాం ఎల్లప్పుడూ తన ప్రసంగాలతో విద్యార్థులను ప్రేరేపించే వారని దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకరని శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన అసలైన భారత రత్నం. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని సామాన్య



కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా ఎదిగిన కలామ్.. అత్యున్నత పదవిలోనూ నిరాండబరమైన జీవితాన్ని గడిపారని,1931లో జన్మించిన కలాం.. రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారు. పదవీ కాలం పూర్తయ్యాక విశ్రాంతి తీసుకోకుండా.. తనకు ఇష్టమైన బోధన పట్ల మక్కువ చూపారని ఐఐఎం షిల్లాంగ్‌లో అధ్యాపకుడిగా చేరారని తెలిపారు. 2015 జూలై 27న షిల్లాంగ్ ఐఐఎంలో లెక్చర్ ఇస్తూ.. కుప్పకూలిపోయారని కలాం జీవితం మొత్తం విశ్రాంతి లేకుండా పని చేశారని, తొలి విజయం సాధించాక ఆగిపోకండి.. మొదటిసారి గెలిచి, రెండోసారి ఓడితే.. తొలి విజయం అదృష్టవశాత్తూ వచ్చిందంటారని యువతకు కలాం సందేశాన్నిచ్చారని కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించడని కలాం చెప్పిన సూక్తి యువతకు ఆదర్శమని మనిషికి కష్టాలు ఎంతో అవసరం... కష్టాలు వచ్చినప్పుడే.. విజయాన్ని ఆస్వాదించగలం అని ఆయన జీవిత సారాన్ని భోధించారని అన్నారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, లహరి, మీన, అశ్విని, సుధ, దుర్గాభవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### సివిల్ సప్లై డిటి అన్నపూర్ణ



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం విలేకరి):**
రేషన్ డీలర్లు సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదని సివిల్ సప్లై డిటి అన్నపూర్ణ హెచ్చరించారు. గూడెం మండలం దండగర్రలో రేషన్ డిపో నిర్వహిస్తున్న చిక్కాల అంబేద్కర్ రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయటంలేదని, రోజూ రేషన్ డిపో తెరవటం లేదని, కార్డుదారులతో దురుచుగా వ్యవహరిస్తున్నాడని, బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నాడని వంటి అభియోగాలపై తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై డిటి అన్నపూర్ణ గ్రామంలో బుధవారం విచారణ నిర్వహించారు. రేషన్ సరుకులు పంపిణీ విధానంపై పలువురు కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ డిపో ముందు ప్రభుత్వం నిర్దేశించిన స్టాకు వివరాల బోర్డు లేకపోవడాన్ని స్థానికులు డీటీ దృష్టికి తీసుకొచ్చారు. కార్డు దారుల ఫిర్యాదుపై రేషన్ డీలర్ పై కేసు నమోదు చేస్తామని డిటి అన్నపూర్ణ తెలిపారు. ఎవరైనా డీలర్లు అక్రమాలకు పాల్పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, లేని పక్షంలో క్యూఆర్ కోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

### -ఎంపీడీవో చంద్రశేఖర్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్15 (తెలుగురాష్ట్రం విలేకరి):**
మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి విద్యార్థి చేతుల శుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఎంపీడీవో వి.చంద్రశేఖర్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేతుల పరిశుభ్రత పై అవగాహనను పెంచుకోవాలని తెలిపారు. భోజనానికి ముందు, తిన్న తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవటం అలవాటు చేసుకోవాలని, ఈ విధానం ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. తినే ఆహారం చేతుల ద్వారా నోటిలోకి వెళ్తుందని, చేతులు శుభ్రంగా లేకపోతే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వైద్యసిబ్బంది ప్రతిపాదించిన చేతుల పరిశుభ్రత చిట్కాలను ప్రతి విద్యార్థి పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి.రవిచంద్ర, ఎం ఆర్ సి ఎం.రవి కిరణ్, జేఏబిసి రఘు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అయ్యప్ప, సతీష్, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై అడ్డంగా మట్టి మేటలు

### -పట్టించుకోని అధికారులు



**ఎటపాక, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
రహదారి నిర్మాణం చేపట్టి ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలని వైసీపీ నాయకులు గొల్లపల్లి శివబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో మండల కేంద్రమైన రాజుపేట నుంచి కన్నాయిగూడెం వరకు ఉన్న జాతీయ రహదారి గత 2022 గోదావరి వరదల బీభత్సానికి దెబ్బ తిన్నది. తదుపరి తెలంగాణ ప్రాంతం నుంచి ఎడతెరిపి లేకుండా ఇసుక లారీలు నిత్యం ఈ మార్గంలో ప్రయాణం చేయడం వలన రోడ్డు పూర్తిగా కృంగిపోయి అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినవి. గతంలో ఈ రోడ్డు నిర్మాణ విషయమై ఐటీడీఏ పీవో చింతూరు దృష్టికి వైకాపా పార్టీ తరుపున శివబాబు వినతి పత్రం సమర్పించినప్పటికీ ఆంధ్ర ఆర్ అండ్ బి అధికారులు కానీ ఉన్నత అధికారులు కానీ పట్టించుకున్న పాపాన లేదు. ఈ మార్గంలో అల్లూరి జిల్లా సరిహద్దు గ్రామ ప్రజలు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల క్రితం సరిహద్దు గ్రామ ప్రజలు ఇసుక లారీలను అడ్డుకొని రోడ్డుపై బెటాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో కొంత మంది అధికారులు ఈ గుంతలను పుడ్చే క్రమంలో అడ్డంగా చెన్నంపేట గ్రామంలో మట్టి కుప్ప వేశారు. కాని చదును చేయడం మరిచారు. ఈ విధంగా రహదారి మరమ్మత్తుల అరకొర లారీలు దిగబడినప్పుడు రోడ్లన్నీ జెసిబిలతో ధ్వంసం చేస్తూ ఉన్నారు. ఇక ఎవరైనా అత్యవసర వైద్యసేవ సహాయ నిమిత్తం అంబులెన్స్ లో ఈ మార్గం గుండా ప్రయాణించి ఆసుపత్రి చేరుకోవాలంటే ఆసుపత్రి కన్నా ముందు యమపూరికి చేరుకోవాల్సిందే ఇప్పటికె వాహన దారులు పలుమార్లు ప్రమాదాలకు గురై క్షతగాత్రులు అయినారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర విడి దెబ్బతిన్న ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించకుండా చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు, స్థానిక గ్రామాల ప్రజలు వాహనదారులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేపల్లె వాడ నుండి పోలవరం వరకు

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి




**పోలవరం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
రేపల్లెవాడ నుండి పోలవరం వరకు రోడ్డు నిర్మాణ చేపట్టాలి. కూటమి ప్రభుత్వం రహదారులు పోస్తున్నామంటూ పోలవరం కు నిధుల కేటాయించక పోవడం దుర్మార్గం. నెల రోజుల్లో రహదారి అభివృద్ధి రహదారి పనులపై ప్రకటించాలి లేనిపక్షంలో గ్రామాల ప్రజలతో ప్రత్యేక ఆందోళన చేపడతాం. పోలవరం మండలంలోని రేపల్లెవాడ, వింజరం, ఇటుకలకోట మీదుగా పోలవరం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ పోలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర చేపట్టింది. బుధవారం రేపల్లెవాడ ప్రధాన కూడలి వద్ద సీనియర్ నాయకులు బోరగం భూచంద్రావు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర బృందానికి గ్రామ గ్రామాన గ్రామ ప్రజలు స్వాగతం పలికే తమ సమస్యలు తెలుపుకున్నారు. ఈ పాదయాత్ర రేపల్లెవాడ, చేగొండపల్లి, గుంజవరం, గార్లగొయ్యి, కొమ్ముగూడెం, ఇటుకలకోట, కచేరి (కార్మెల్ పురం) మీదుగా ఏటిగట్టు వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం యాత్ర ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ రేపల్లెవాడ నుండి పోలవరం రహదారిని 20 ఏళ్ల కిందట నిర్మాణం చేశారని అన్నారు. ప్రభుత్వాలు పాలకులు ప్రజాప్రతినిధులు మారుతున్న ఈ రహదారి నిర్మాణం మాత్రం అలానే ఉందని అన్నారు. రహదారులు అభివృద్ధి చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. 2022 సంవత్సరంలో 6 కోట్ల రూపాయల నిధులను కేటాయించిన నిర్మాణం చేపట్టలేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రహదారి అభివృద్ధి చేస్తున్నామంటు, నిత్యం ప్రచారం చేస్తున్నారని, ఈ రహదారికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ రహదారి వెంబడి నాలుగు హైస్కూల్ లు, ఒక ప్రభుత్వ ఆస్పత్రి, మండల కార్యాలయాలు ఉన్నాయని, ప్రజల నిత్యం ఈ రహదారినే ఉపయోగిస్తున్నారని అన్నారు. మండల కేంద్రానికి తరచూ వచ్చే ప్రజల ప్రయాణికులు ఉద్యోగులు ఈ రహదారిలో గోతులుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. నెలరోజుల గొడవలో ప్రభుత్వం రహదారి నిర్మాణం పనులు ప్రారంభించక పోతే ఈ ప్రాంత ప్రజానికం ఈ ప్రాంత ప్రజలతో పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష గ్రామ గ్రామన ప్రజలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యాత్ర ముగింపు సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి యాత్ర ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, మడివి చలపతిరావు , టి.శాంతి కుమారి, గోకురీ పాండవులు, కృష్ణ, నాగమణి గంగాదేవి, పోసి బాబు, ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గోవును కాపాడిన - హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 15(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
మానవత్వం మాత్రమే కాదు సమితి ముఖ్య ఉద్దేశ్యం పూర్తి చేసాము. కర్తవ్య నిర్వహణలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సైనికులు సాయికృష్ణ, మీనాక్షి రెడ్డి. వివరాల్లోకి వెళితే స్థానిక రాజమహేంద్రవరం క్వారీ రోడ్ నుండి లాలాచెర్వు వెళ్లే దారిలో వున్న చిన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద ఒక గోవు గాయాలతో కొట్టుమిట్టడుతున్నట్టు సమాచారం సమితి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రవికుమార్ కు తెలియడంతో కార్యాచరణ మొదలుపెట్టారు. గోవుల పరిరక్షణ కు ముందుండే సమితి సభ్యులు హుటాహుటిన అక్కడకు బయలుదేరి వెళ్లారు. గోవు పరిస్థితిని చూసి విజయవాడ కు చెందిన పశు సంరక్షణ శాఖకు సమాచారం అందించడం తో సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి రాజమహేంద్రవరం శాఖకు సమాచారం అందించడంతో వెంటనే అంబులెన్సుతో సంఘటన స్థలానికి చేరుకొని లేగ దూడను పరీక్షించి తగిన చికిత్స చెయడం తో పాటు గోవును ఆసుపత్రి కీ తరలించి సెలైన్ ఎక్కించి మరింత మెరుగైన చికిత్స అందించి గాయలకు కట్లు కట్టి తిరిగి తల్లి ఆవు దగ్గర విడిచి పెట్టారు. ప్రస్తుతానికి దూడ పరిస్థితి మెరుగ్గా వుంది. దూడను ఆసుపత్రి కీ తరలించే క్రమంలో అంబులెన్సు కు అడ్డుగా నిలబడి తల్లి ఆవు చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. తల్లి ప్రేమ ను చూసిన అక్కడి ప్రజలు ఆశ్చర్యనికి అవధులు లేవు. ఈ విషయంలో ప్రధాన పాత్ర పోషించిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితికి చెందిన ప్రతి సభ్యునికి స్థానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియచేశారు. సమితి సభ్యులకు జిల్లా అధ్యక్షులు రవికుమార్ ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**తాడేపల్లిగూడెం, అక్టోబర్15 (తెలుగురాష్ట్రం విలేకరి):**
రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా నవంబర్ 3 నుంచి తలపెట్టిన సమ్మె విజయవంతం కావాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం పురపాలక సంఘ కార్యాలయం వద్దనున్న జాతిపిత గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ టీ యు సీ తాడేపల్లిగూడెం ఏరియా అధ్యక్షులు ఓవి రాజు, కార్యదర్శి ఎం. హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ వాసు, ఏ ఐ టీ యు సీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలింగ లక్ష్మణరావు మాట్లాడుతూ రెండేళ్ల నుంచి మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఔట్ సోర్సింగ్ విధానంలో పని కల్పించాలని డిమాండ్ చేశారు. పర్మిట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న డి ఏ ను వెంటనే విడుదల చెయ్యాలన్నారు. జనగణన కార్యక్రమాన్ని చేపట్టి పుష్కరకాలం దాటిందని, ప్రాంతాల విస్తరణ భారీగా పెరిగినందున మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల నిష్పత్తిని సైతం పెంచాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ కార్మికులును ఔట్ సోర్సింగ్ విధానంలోకి




తీసుకోవాలని, పర్మిట్ కార్మికుల పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. 2023లో అప్పటి ప్రభుత్వంతో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది స్కూల్ స్వీపర్స్ కు వేతనాలను పెంచి చెల్లించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ముత్యం అల్లం కుమార్ స్వామి, మార్లపూడి కాటమరాజు, బంగారు ముసలమ్మ , ధనాల లక్ష్మి, శివ శంకర్, వెంకట్రావు, పెద్దిరాజు, పండు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్15 (తెలుగురాష్ట్రం విలేకరి):** పెంటపాడు మండలం పరిమెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గ్లోబల్ హ్యాండ్ వాష్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి క్లాస్ లోని విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్ని చేతుల్ని శుభ్రపరుచుకుని హ్యాండ్ వాష్ ఆవశ్యకతను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి డి.నాగదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా భోజనానికి ముందు,తిన్న తరువాత కూడా సబ్బుతో చేతుల్ని శుభ్రం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.కాంతిశ్రీ మాట్లాడుతూ హ్యాండ్ వాష్ అనేది అలవాటు చేసుకోవడం వలన చాలా రకాల రోగాలా భారిన పడకుండా ఉంటారని, నులి పురుగులు, కొన్ని రకాల బ్యాక్టీరియా గోరుల నుంచి ఆహారం ద్వారా శరీరంలోకి వెళ్తాయని, గోర్లు కత్తిరించడం హ్యాండ్ వాష్ వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యచంద్రారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సతీష్, మహిళా పోలీసు సంధ్య, దిరిసాల రాఘవేంద్ర, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు మంజూరు చెయ్యండి



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నాగులగూడెంలో సుమారు 40 మంది కుటుంబాలు గులాబీ పేటలో 30 ఏళ్ల నుండి నివసిస్తున్నామని, కొందరు వ్యక్తులు తమ స్థలాలను ఖాళీ చేయించి కబ్జాకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత ఎన్నికలలో ఇళ్ల స్థలాలు ఇళ్ళు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమ భర్తల మీద అక్రమ పోలీసు కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఈ నేపథ్యంలో కలెక్టర్ కు తమకు న్యాయం చేయాలని కోరారు. జెసిబిలు పెట్టి ఇళ్ల స్థలాలు ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తున్నారని, తమ ప్రాణాలను పడంగ పెట్టి ఇళ్లను కాపాడుకుంటున్నామన్నారు. ఇళ్లను కాపాడుకోవడానికి కూలి పనులకు వెళ్లడం లేదని దీనివల్ల పూట గెలవడం కష్టంగా ఉందని ఆవేదన. రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు తమను నిర్లక్ష్యం చేశారని, కలెక్టర్ వెట్రి సెల్వి స్పందించి మాత్రమే తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# మండల అధ్యక్షుడు బొర్రాకి ఘన సన్మానం



**వి ఆర్ పురం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండలంలోని రేఖపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు మామిడి రాజు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొర్రా నరేష్ కుమార్ ను సీనియర్ నాయకులు మామిడి రాజు ఇంటిలో, ఆయన చేతుల మీదుగా ఘనంగా సన్మానించటం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల తెలుగు దేశం నాయకులు అభినందనలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వర నరేష్ కుమార్ మాట్లాడుతూ తనను నమ్మి అధిష్టానం మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు తన వంతు కృషి చేస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని, పార్టీ కోసం నిరంతర కృషి చేస్తానని, మండల పార్టీ నాయకులు సహాయ,సహకారాలు పార్టీ అభివృద్ధికి పాటుపడతానని, మండల ప్రజలకు అండదండగా ఉంటానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.తీసుకొని ఈ కార్యక్రమం లో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, బోర్రా నరసింహ రావు, వాళ్ళ వెంకటేశ్వర్లరెడ్డి, ఆచంట శ్రీనివాస్, వడ్డాణపు సత్యనారాయణ, రేవు సింహ చలం, పెట్టా ముత్యాలరావు, ముంజపు జలబాబు, ముత్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగి వేమన విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

### సమానత్వం, మానవతా విలువలకు వేమన బోధనలు మార్గదర్శకం - జగ్గిరెడ్డి



**రావులపాలెం అక్టోబర్ 15 ( తెలుగు రాష్ట్రం):** రావులపాలెం మండలంలోని గోపాలపురం గ్రామంలో ప్రముఖ తత్త్వవేత్త, ప్రజా కవి శ్రీ యోగి వేమన గారి నూతన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "యో గి వేమన గారి ఆలోచనలు, సామాజిక సందేశాలు నేటి యువతకు మార్గదర్శకం. సమానత్వం, నైతికత, మానవతా విలువలు వేమన బోధనల్లో ప్రతిఫలించాయి. ప్రతి ఒక్కరూ వాటిని తమ జీవితంలో ఆచరించాలి" అని పేర్కొన్నారు. విగ్రహ దాతగా క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ "యోగి వేమన విగ్రహం గ్రామానికి స్ఫూర్తిదాయక ప్రతీకగా నిలుస్తుంది. వేమన బోధనలను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత" అని అన్నారు. తరువాత కమిటీ పెద్దలు, యువత కలిసి జగ్గిరెడ్డి గారిని, నరేష్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం - ఆరుగురిపై దాడి

### ఆలమూరు పరిసర గ్రామాల్లో శునకాల బెడదతో ప్రజల్లో ఆందోళన



**ఆలమూరు, అక్టోబర్ 15:( తెలుగు రాష్ట్రం)** కొత్తూరు సెంటర్లో పిచ్చికుక్క స్వైర విహారం మృతదేహాల భయాన్ని కలిగించింది. బుధవారం మధ్యాహ్నం కొత్తూరు సెంటర్లో ప్రజలపై దూసుకెళ్లిన పిచ్చికుక్క సుమారు ఆరుగురిని కరిచి గాయపరిచింది. అనంతరం ఆ కుక్క చింతలూరు కాలనీ వైపు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరికి తీవ్ర రక్తస్రావం జరిగినట్లు సమాచారం. వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యసిబ్బంది పేర్కొన్నారు. ఇటీవలి రోజులుగా ఆలమూరు, కొత్తూరు, చింతలూరు పరిసర గ్రామాల్లో శునకాల బెడద అధికమైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పెదపల్ల గ్రామంలో ఇలాంటి ఘటనల తర్వాత అక్కడి పంచాయతీ సమర్థవంతమైన చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేసుకుంటూ, అదే విధంగా ఆలమూరు, చింతలూరు గ్రామ పంచాయతీలు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనలో చిన్నపాటి గాయాలతో బయటపడ్డ శ్రీవిద్య స్కూల్ టీచర్ బద్రి మాట్లాడుతూ %-% "ఆ సమయంలో షఉస్ వేసుకుని ఉండటంతో పెద్దగా గాయం కాలేదు. కానీ కుక్క వంటి గీత కనబడడంతో జాగ్రత్తగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రేబీస్ వ్యాధి నివారణకు మందులు తీసుకున్నాను" అని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఘటనల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

## ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఉరివేసుకున్న విషాదం

### అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో విషాద ఘటన



**ఆలమూరు, అక్టోబర్ 15 ( తెలుగు రాష్ట్రం):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో చోటుచేసుకున్న దారుణ ఘటన స్థానికులను కలచివేసింది. ఇద్దరు చిన్నారులను హత్యచేసి తండ్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే ం సెలూన్ షాప్ నిర్వహించే పావులూరి కామరాజు (చంటి) (36) ఐదేళ్ల క్రితం భార్య నాగదేవి ఆత్మహత్య చేసుకుంది. ఆ సంఘటనపై కామరాజుపై కోర్టులో కేసు నడుస్తుండగా, ఇటీవల ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ బుధవారం రాత్రి కామరాజు తన కుమారులు అభిరామ్ (11), త్రినాథ్ గౌతమ్ (8) లకు పరుగుల మందు తాగించి హత్య చేసి, అనంతరం తాను ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సూచన అందుకున్న రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, ఎస్సై జి. నరేష్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చిన్నారులు అభిరామ్ 6వ తరగతి, త్రినాథ్ గౌతమ్ 1వ తరగతి చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. కామరాజు ఆత్మహత్యకు ముందు రికార్డు చేసిన సెల్ఫ్ వీడియోలో తన భార్య చనిపోయిన తర్వాత ముగ్గురు వ్యక్తులు తనను వేధిస్తున్నారని, చంపడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ విద్యాసాగర్ తెలిపారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## సూర్య, చంద్రప్రభ వాహనాలపై శ్రీవారి విహారం



**ఆత్రేయపురం అక్టోబర్ 15 ( తెలుగు రాష్ట్రం):** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా బుధవారం స్వామివారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో నవనీత హారతి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పారమాత్మిక ఉపనిషత్ పూర్వక అష్టోత్తర శతకలశాభిషేకం, ప్రధాన హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. తరువాత శ్రీకృష్ణ అలంకరణలో సూర్యప్రభ వాహనంపై స్వామివారు మాడ వీధుల్లో విహరించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం స్వస్తి వచనం, ప్రధాన హోమములు, నవగ్రహ హోమములు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర మూలమంత్ర పూర్వక హోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోహినీ అలంకరణలో చంద్రప్రభ వాహనంపై స్వామివారు పుర వీధుల్లో ఊరేగి భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు. ఉదయం నుంచి జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

**వి ఆర్ పురం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ఇటీవల వచ్చిన శబరి గోదావరి వరదలకు వడ్డిగూడెం విఆర్ పురం గ్రామంలో రెండు నెలలుగా వరదలు సంభవించడం వలన ప్రతి నెల ఇచ్చే రేషన్ బియ్యం తీసుకొనడానికి వేలిముద్రలు వేయటం కుదరలేదని రేషన్ బియ్యం ఇయ్యలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని బుధవారం మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ తెలియజేయడమే తక్షణమే ఐటీడీఏ ప్రజాదర్బార్లో ప్రజల యొక్క సమస్యల గురించి ఏటువంటి ఉపాధి లేక చాలా ఇబ్బందులకు గురయ్యారు. వీరికి తక్షణ సాయం 25 కే జిలు బియ్యం 3000 రూపాయల పంపిణీ చేయాలని ప్రతినెలా వచ్చే రేషన్ బియ్యం కూడా ఇప్పించాలని టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ జిల్లా కలెక్టర్ దినేష్ కార్తీక్ వారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బెన్నవరం పంచాయతీ వీధుల్లో వెలుగులు!

### సర్పంచ్ సన్యాసమ్మ ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు.

### అభివృద్ధి దిశగా పంచాయతీ మరో అడుగు.



**చింతపల్లి, అక్టోబర్ 15 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని బెన్నవరం పంచాయతీలో సర్పంచ్ బచ్చుల సన్యాసమ్మ ఆధ్వర్యంలో బుధవారం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని గ్రామాలన్నింటిలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి ఆమె స్వయంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన మా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి. అభివృద్ధి అంటే కేవలం పనులు మాత్రమే కాదు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల అని పేర్కొన్నారు. వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రివేళలలో ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు సురక్షితంగా ప్రయాణించగలరని, దొంగతనాలు, అపరిశుభ్రతకు చెక్ పడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. "బెన్నవరం పంచాయతీలో వెలిగిన ఈ దీపాలు కేవలం వీధులకే కాదు, అభివృద్ధి పట్ల స్థానిక నాయకత్వ నిబద్ధతకు కూడా వెలుగునిచ్చాయని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పూజారి నారాయణమూర్తి, బీజేపీ నాయకులు ఉల్లి రమణ, సాంబశివ, టీడీపీ నాయకులు మరిగల చంటిబాబు, పూజారి నాగేశ్వరరావు, డిప్పల రాజు, వంతల సతీష్, జర్త రాజేంద్ర, ముర్ల త్రినాద్, మువ్వల సత్తిబాబు, తామర్ల రమేష్, జనసేన నాయకులు కరేగి మత్స్యరాజు, వంతల రాజు, మువ్వల నాగేశ్వరరావు, శోభ నూకరాజు, వంతల రాత్రినాద్, పిసా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం తహసిల్దార్ కార్యాలయంలో

# ఏసీబీ అధికారులు సోదాలు...



**అమలాపురం (తెలుగురాష్ట్రం ప్రతినిధి )** అమలాపురం మండలం గంధం దుర్గా కొండలరావుకు చెందిన భూమిని ఆన్లైన్ చేయడానికి లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ అశోక్ ప్రసాద్... 50వేల రూపాయలకు సెటిల్ చేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్ రాము... రాము ద్వారా తహసీల్దార్ అశోక్ ప్రసాద్ 50వేల నగదు తీసుకుంటుండగా రెడ్ హాండెడ్ గా పట్టుకున్న ఎసిబి అధికారులు.... దీంతో పాటు తహసీల్ధారు టేబుల్లో అనధికారికంగా ఉన్న రూ.5,84,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు... మొత్తం రూ.6,34,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు... ఎసిబి దాడులలో పాల్గొన్న డిఎస్పీ ఎం. కిషోర్ కుమార్, సిఐలు వై.సతీష్, ఎన్.వి.బాస్కరరావు.... తహసీల్దార్ అశోక్ ను రాజమండ్రి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. గురువారం ఆయనను ఏసీబీ కోర్టు లో హాజరు పరుస్తారు... అనంతరం జ్యుడీషియల్ రిమాండ్కు తరలిస్తారు.

# శనిత్రయోదశి సందర్భంగా మందపల్లి మందేశ్వర దర్శనం మహోపాధానం

### తైలాభిషేకం, పరోక్షపూజలతో ఐశ్వర్యాభివృద్ధి %-% సకల దోష నివారణ




**కొత్తపేట, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం):** పుబ్బ, ఉత్తర నక్షత్రాల కలయికతో కూడిన శనిత్రయోదశి (ప్రదోషం) సందర్భంగా శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారిని దర్శించుకుని తైలాభిషేకం చేయడం ద్వారా ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్ధి, సకల కార్యసిద్ధి, గ్రహదోష నివారణ లాంటి శుభఫలితాలు లభిస్తాయని మందపల్లి శ్రీ మందేశ్వర ఆలయ అధికారులు తెలిపారు. భారతదేశంలో శనేశ్వరునిచే స్వయంగా ప్రతిష్ఠ చేయబడిన ఏకైక శివలింగం ఈ మందపల్లి దేవాలయంలో ప్రతిరోజూ నిత్య తైలాభిషేకాలు జరుగుతున్నాయి. స్వయంగా ఆలయానికి రాలేని భక్తులు కూడా పరోక్షపూజా సేవల ద్వారా తైలాభిషేకాలు నిర్వహించుకునే సౌకర్యం కల్పించామని అధికారులు పేర్కొన్నారు. శని ప్రభావంతో బాధపడుతున్నవారు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శ్రీ మందేశ్వర స్వామి వారిని దర్శించుకుని శుభఫలితాలు పొందగలరని తెలిపారు. శనైశ్చర గ్రహ ప్రీతిగా 19 శనివారాలు తైలాభిషేకం చేయడం ద్వారా శాంతి లభిస్తుందని పండితులు సూచించారు. ప్రస్తుతం జాతక, గోచార రీత్యా శని ప్రభావం ఉన్న రాశులు ం మిథున, సింహ, కన్య, ధనుస్సు, కుంభ, మీన, మేష రాశులు. అలాగే వ్యక్తిగత జాతకంలో శనిమహాదశ, అంతర్దశ లేదా లగ్నశని ప్రభావం ఉన్నవారు తప్పక దర్శించుకోవాలని సూచించారు. శ్రీ మందేశ్వర దర్శనం సకల దుఃఖ నివారణం %-% పాప పరిహారం. సంప్రదించండి: దారపు రెడ్డి సురేష్ బాబు, సహాయ కమిషనర్ %ఒ% కార్యదర్శి 08855-243208, 9491000721, 9491006567

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఆశ్రం క్యాన్సర్ కేర్ ఆధ్వర్యంలో

# రొమ్ము క్యాన్సర్ అవగాహన సదస్సు

**అవగాహన, అప్రమత్తతే ఆయుధం డాఎం పి.జె. అమృతం, జిల్లా వైద్య అధికారిణి వెల్లడి.**






ఏలూరు, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అవగాహన, అప్రమత్తత ద్వారానే కేన్సర్ ను ఎదుర్కోగలమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పై.జె. అమృతం అన్నారు. ఆశ్రమ్ ఆసుపత్రిలో ఆశ్రం క్యాన్సర్ కేర్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారిణి డాఎం పి.జె. అమృతం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్ ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా ప్రభలుతోందని, అవగాహన లేక పోవడం వలన చాలా మంది స్త్రీలు ఇబ్బందులు పడి, ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేసారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నామని, అవగాహనే ఆయుధమని తెలియజేసారు. ఆశ్రం హాస్పిటల్స్, సి.ఇ.ఒ .డా? కె. హనుమంతరావు మాట్లాడుతూ, ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఆశ్రం క్యాన్సర్ కేర్ తరపున ప్రాధమిక స్థాయిలో క్యాన్సర్ను గుర్తించేందుకు స్క్రీనింగ్ శిబిరాలను, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే శిబిరాలలో పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి క్యాన్సర్ చికిత్సలను ఉచితముగా, ప్రత్యేక రాయితీలతోనూ చేస్తున్నామని తెలియజేసారు. ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా రొమ్ము క్యాన్సర్ చికిత్స పొందిన జి. లలిత, బి. వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ కేన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వలన క్యాన్సర్ పై పోరాడి విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్టు డాఎం సింధు, డా? సారధి, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా? శైలజ, డాఎం చంద్ర శేఖర్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాఎం కణ్మణి, డాఎం మౌనిక, డాఎం ధాత్రి, ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా? చేబ్రోలు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా? ఎస్. వేణుగోపాల్ రాజు,, మెడికల్ సూపరింటిండెంట్ డా? శాంతయ్య, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డా? పి. హారీష్ గౌతమ్, గ్రూప్ సి.ఒ.ఒ. రాజరాజన్, ఇతర వైద్యులు సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎపిఐఐసి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్‌ను

# పగడ్బందీగా నిర్వహించాలి




ఏలూరు, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు, అక్టోబర్, 15 : జిల్లాలో నెలరోజుల పాటు "APIIC పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం APIIC పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" పై ముద్రించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా ఈ నెల 15 నుండి నవంబర్,15వ తేదీ వరకు నెలరోజుల పాటు "APIIC పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" అమలు చేస్తూ 4 వారాలపాటు పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను స్థిరత్వం, భద్రత మరియు పెట్టుబడిదారుల సంసిద్ధత యొక్క ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, పౌర మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పచ్చదనం, నీరు & ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## కర్నూల్ సభ బస్సును జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

భీమవరం, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రధాని విజయోత్సవ సభకు కర్నూల్ బయలుదేరిన బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం కర్నూలు లో జరగనున్న సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నందున ఈ సభకు హాజరగుటకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి బయలుదేరిన వీఐపీలు, వ్యాపారవేత్తలు, ఎం ఎం ఎస్ ఎం ఇ లు, టాక్స్ పేయర్స్ బుధవారం సాయంత్రం భీమవరం కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి వెళ్తున్న ఆర్టీసీ బస్సును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విజయోత్సవ సభకు వెళ్లే ప్రముఖులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేపు కర్నూలులో జరిగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నుండి 400 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. వీరందరికీ త్రాగునీరు, అల్పాహారం, భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కర్నూలు ప్రధానమంత్రి సభకు హాజరై తిరిగి వచ్చేవరకు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకునేందుకు ఒక లైజన్ అధికారిని బస్సులో వెళ్ళిన వారితో పంపటం జరిగిందని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వీరి సమాచారం తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సంబంధించిన ఒక సీనియర్ ఉద్యోగిని నియమించటం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా జీఎస్టీ అధికారి కేధేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆక్వా చెరువులను ఏపి అక్వా కల్చర్ అభివృద్ధి అధారిటీ యాక్ట్‌లో రిజిస్ట్రేషన్లు ఆన్లైన్ పక్రియలో ఏలూరు జిల్లాకు మంచిపేరును తీసుకురావాలి

**నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసి ప్రగతిని సాధించి ఆదర్శంగా నిలవాలి.**
**రేపటి సాయంత్రానికి 8 వేలు ఏకరాలు రిజిస్ట్రేషన్లు చేసి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలి.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ఆధారిటీ ఆక్ట్ ను ననుసరించి జిల్లాలోని ఆక్వా చెరువులు అప్సడా రిజిస్ట్రేషన్లు పక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆక్వాసాగులో ఉన్న పది మండలాల్లో గ్రామాలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. కనీసం 50 శాతం పూర్తి చేయలేక పోయారని జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. టార్గెట్ పూర్తి చెయ్యని అధికారులను, అసిస్టెంట్లను సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. ఇబ్బందులను ఏదుర్కొకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో మకాంవేసి టార్గెట్ వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా ఉన్న మండలాలు కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, ఏలూరు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మొత్తం పది మండలాల్లో 1 లక్షా 49 వేల, 828 ఏకరాలు ఉండగా ఇప్పటివరకు 52,613 ఏకరాలు అప్సడా రిజిస్ట్రేషన్లు పక్రియ పూర్తి అయిందని, ఇంకనూ 97 వేలు 215 ఏకరాలు రిజిస్ట్రేషన్లు చెయ్యవలసి ఉన్నదని తెలిపారు. యల్ పియం అప్డేషన్ వెంటనే చేసి రేపటి సాయంత్రానికి కనీసం 8 వేల ఏకరాలు రిజిస్ట్రేషన్ లోకి తీసుకువచ్చి ప్రగతి చూపించాలని ఆదేశించారు. మరియు ఆక్వా జొనేషన్ ప్రపోజల్ డేటా వెంటనే ఆన్లైన్ చెయ్యడం ద్వారా జోన్ లోకి వచ్చే 22,905 ఏకరాలు వెంటనే ప్రాసెస్ చెయ్యాలని సూచించారు. కొల్లేరు భూములు వైల్డ్ లైఫ్ పరిధిలో ఉంటుంది కాబట్టి ఆ భూములు లైసెన్స్ ఇవ్వరాదని తెలిపారు. రైతులు అందుబాటులో లేని యెడల లీస్ హొల్డర్ లైసెన్సులు ఇవ్వాల్సిందిగా మరియు రైతులు ఆధారు లేదా వెబ్ ల్యాండు లింకు అవ్వని యెడల సివోసి సర్టిఫికెటు ఆఫ్ కల్టివేషన్ ద్వారా లైసెన్సులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ మత్స్యశాఖ కమీషరు కార్యాలయం జాయింటు డైరెక్టరు షేక్. లాల్ మొహమ్మద్, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, సహాయ సంచాలకులు బి.రాజ్ కుమార్, కె.రవికుమార్, మండల మత్స్యశాఖ అధికారులు, గ్రామాల మత్స్యశాఖ సహాయకులు, జిల్లా మత్స్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ గోడ పత్రికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్**

**పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




భీమవరం అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునీకీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ ను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు %ం% పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత %ం% పారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమల వృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంలో ఏపీఐఐసీ విజయవాడ జోనల్ మేనేజర్, ఐలా సిబ్బంది, ఇండస్ట్రియల్ పార్క్ ఎంటర్‌ప్రైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరి, వారికుటుంబాలు

# ఆర్థికంగా మరింత బలోపేతం కావాలి.

**సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు పూర్తి అవగాహన కలిగించాలి.**
**అంగరంగ వైభవంగా " హేలాపురి ఉత్సవం" గ్రాండు షాపింగు ఫెస్టివల్.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**








ఏలూరు, అక్టోబర్ 15 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్థానిక సిఆర్ రెడ్డి కళాశాల గ్రౌండులో బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన మూడవ రోజు హేలాపురి ఉత్సవం గ్రాండు షాపింగు ఫెస్టివల్ ను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సందర్శించారు. ప్రతి స్టాల్ ను సందర్శించి, స్టాల్ లో ఉన్న వస్తువులు పాత ధర, కొత్త ధర తేడాను గమనించి, ఇదే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కొన్ని వస్తువులను జిల్లా కలెక్టరు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని, విద్యార్థులుచే ప్రదర్శించిన నృత్యాలు ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ ద్వారా తీసుకువచ్చిన సంస్కరణలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారికి ప్రతినెల కొంత ఆదాయం పొందుతారని అన్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని, జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ భారతీయ, రాష్ట్ర బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడ తాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ మంచి ఆదాయం పెరుగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఏలా మేలు జరిగిందో అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని అన్నారు. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని, కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలసరి రూ 5 వేలు నుండు 15 వేలు ఆదాయం పొందుతారని తెలిపారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలు జీవితాలకు వెలుగులు నింపటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వాణిజ్యపన్నుల శాఖ జాయింటు కమీషనరు నాగార్జున రావు, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, ఉపరవాణా కమీషనరు షేక్ కరీం, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి వివిధ రకాలు వస్తువులు కొనుగోలు చేశారు.

# ప్రభుత్వ పౌష్టికాహార పథకాలు అంగన్‌వాడి చిన్నారుల ఆరోగ్యానికి బాటలు!

- పోషకాహార లోపం నిర్మూలనకు కూటమి ప్రభుత్వ కసరత్తు.
- పోషణ్ అభియాన్ & పోషణ్ 2.0' కింద పంపిణీ వేగం పెరిగింది.
- గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యవంతమైన భవిష్యత్తు దిశగా అంగన్‌వాడీల అడుగులు.






చింతపల్లి, అక్టోబర్ 15 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన చింతపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో కీలక భూమిక వహిస్తున్నాయి. పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం మండలవ్యాప్తంగా మంచి ఫలితాలు ఇస్తోంది. పల్లె ప్రజల్లో ఆరోగ్యంపై నమ్మకం పెరిగి, అంగన్‌వాడీలపై విశ్వాసం మరింత బలపడుతోంది.

**పోషణ్ అభియాన్%-%2.0' కింద పౌష్టికాహార పంపిణీ జోరు.**

చింతపల్లి మండల పరిధిలోని 294 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇటీవల ప్రభుత్వం 'పోషణ్ అభియాన్ మరియు పోషణ్ 2.0' పథకాల కింద 3 కిలోల పౌష్టిక స్మార్ట్ సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేసింది. ప్రతి నెల గర్భిణీలు, బాలింతలు, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ పౌష్టికాహారం ఉచితంగా అందజేస్తున్నట్లు అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. ఈ బియ్యంలో రాగులు, గోధుమ, శనగపిండి, సోయా ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో చిన్నారుల శారీరక ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెరుగుదలకు దోహదం అవుతోందని వారు వివరించారు.

**నాణ్యతా ప్రమాణాలతో పంపిణీ%-%అధికారుల కఠిన పర్యవేక్షణ.**

లబ్ధిదారులు మాట్లాడుతూ మా పిల్లలు గతంలో తరచుగా జబ్బులతో బాధపడేవారు. ఇప్పుడు తినే పౌష్టికాహారంతో ఆరోగ్యంగా, బలంగా మారుతున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) అధికారులు మాట్లాడుతూ ప్రతి బ్యాచ్ పంపిణీకి ముందు నాణ్యతా పరీక్షలు, ల్యాబ్ విశ్లేషణలు నిర్వహిస్తాము. సరైన నిల్వ సదుపాయాలతో పౌష్టికాహారం ప్రతి కేంద్రానికి పంపబడుతుంది. పర్యవేక్షణ బృందాలు అంగన్‌వాడీలను తరచూ తనిఖీ చేస్తూ నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.



**పోషకాహార లోపం తగ్గుదలలో గణనీయ పురోగతి.**

ఈ పథకం ప్రారంభమైన రెండేళ్లలో చింతపల్లి మండల పరిధిలో పోషకాహార లోపం కేసులు సుమారు 25 శాతం తగ్గినట్లు ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అధికారుల ప్రకారం, పౌష్టికాహారం తీసుకుంటున్న పిల్లల్లో బరువు, పొడవు, హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడ్డాయి. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పిల్లల ఆకలి, చురుకుదనం, పాఠశాల హాజరు రేటు కూడా పెరిగింది. ఇది పథకం విజయానికి నిదర్శనం అన్నారు.

**తల్లుల్లో అవగాహన పెంచుతున్న పోషణ మాస ఉత్సవాలు.**

పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడీలు ప్రతి నెలా పోషణ్ మాస ఉత్సవాలు (న్యూట్రీ డే)' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి అంగన్‌వాడీ సిబ్బంది పిల్లల ఆహారం, పరిశుభ్రత, వ్యాధి నిరోధక టీకాలు, తల్లుల ఆహార అలవాట్లపై ప్రదర్శనలు, చర్చలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా తరచు సందర్శనాలు చేపట్టి పిల్లలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు యొక్క పరిస్థితిని తెలుసుకుంటూ, పిల్లలు సరైన ఆహారం తీసుకుంటున్నారా అని పర్యవేక్షిస్తున్నారు.

**సమాజంలో ఆరోగ్యవంతమైన మార్పు దిశగా అడుగులు.**

గ్రామీణ మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెరిగి, ఇంటి వంటల్లో కూడా పౌష్టిక పదార్థాలను చేర్చే సంస్కృతి పెరుగుతోంది. ఇప్పుడు చాలా మంది తల్లులు రాగి, జొన్న, పెసర వంటి పిండి పదార్థాలతో పిల్లలకు వంటలు చేస్తున్నారు. ఇది శాశ్వత ఆరోగ్య మార్పుకు నాంది అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పేర్కొన్నారు.

**పోషణ్ అభియాన్%-%ఆరోగ్యవంతమైన భారతానికి పునాది!**



చిన్నారుల్లో పోషకాహార లోపం నిర్మూలన, గర్భిణీల ఆరోగ్య సంరక్షణ, శిశువుల మానసిక వికాసం ఈ మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ వ్యవస్థ ఈ మిషన్‌కు అగ్రగామిగా మారి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మాణానికి బాటలు వేస్తోందని అధికారులు పేర్కొన్నారు.

**పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణే మా లక్ష్యం%-%ఐసిడీఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీదేవి.**

పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ తమ ప్రాధాన్య లక్ష్యమని చింతపల్లి ఐసిడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీదేవి తెలిపారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడీఎస్ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహార సరుకులు నిరంతరం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మండలంలోని 294 అంగన్వాడి కేంద్రాలపై నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. లబ్ధిదారులు, రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో సహకరిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని ఆమె అన్నారు. పిల్లలలో పోషకాహార లోపాలను నివారించడం, గర్భిణీలకు అవసరమైన ఆహార పదార్థాలు అందించడం, బాలింతల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆమె వివరించారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
అక్టోబర్ 16, గురువారం 2025


# ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు

## అజింక్య రహానె



**సెలక్టర్ల నియామకంలో, ముఖ్యంగా దేశవాళీ స్థాయిలో సమూల మార్పులు చేయాల్సిన అవసరముందని భారత బ్యాటర్ అజింక్య రహానె అభిప్రాయపడ్డాడు. ఇటీవలే రిటైర్ అయిన ఫస్ట్ క్లాస్ ఆటగాళ్లకు మాత్రమే జట్లను ఎంపిక చేసే బాధ్యతను అప్పగించాలన్నాడు. ఆట తీరులో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారు నిర్ణయాలు తీసుకునే అవకాశముందన్నాడు. ప్రస్తుతం కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, రిటైర్ అయి ఐదు సంవత్సరాలు దాటిన ఏ క్రికెటర్ అయినా స్టేట్ సెలక్టర్‌గా దరఖాస్తు చేసుకోవడానికి వీలుంది.**

**అది నా పని కాదు.. మహ్మద్ షమి అసహనం**

'ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను వారి గురించి మాట్లాడాలనుకుంటున్నాను. ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. ఇటీవల అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి రిటైర్ అయిన వారిని సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో రిటైర్ అయిన వారిని ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో చాలా మార్పులు వస్తున్నాయి. దానికి అనుగుణంగా సెలక్టర్ల మైండ్‌సెట్ మారాల్సిన అవసరముంది. 20-30 సంవత్సరాల క్రితం క్రికెట్ ఎలా ఆడారో అన్నదాని ఆధారంగా నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో ఆధునిక ఆటగాళ్ల శైలిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సాధ్యమైనంతవరకు సెలక్షన్ కమిటీలో అన్ని రాష్ట్రాల వారికి ప్రాతినిధ్యం దక్కేలా చూడాలి. తద్వారా ఆటగాళ్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఆడతారు' అని ఛెతేశ్వర్ పుజారాతో జరిగిన యూట్యూబ్ ఇంటరాక్షన్‌లో రహానె అన్నాడు.

రహానె చాలాకాలంగా భారత జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. అతను చివరగా 2023 జులైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆడాడు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే రహానె మళ్లీ పునరాగమనం చేయడం కష్టమనే చెప్పొచ్చు. ఎంతోమంది యువ ఆటగాళ్లు ప్రస్తుతం జట్టులో చోటు కోసం పోటీపడుతున్నారు. పైగా ప్రస్తుతం అతడి వయసు 37. దీంతో అతడి కెరీర్ దాదాపు ముగిసినట్లేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, భారత్ తరపున 103 టెస్టులు ఆడిన ఛెతేశ్వర్ ఈ ఏడాది ఆగస్టులో అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ అయిన సంగతి తెలిసిందే.

# ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సెంచరీ చేయని భారత దిగ్గజాలు వీరే..

## ఒకరికే ఈసారి రికార్డు మార్చే ఛాన్స్

**భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమైంది. అక్టోబర్ 19 నుంచి ఇరు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ సిరీస్ మ్యాచ్‌ల టికెట్లన్నీ అమ్ముడుపోయాయి. క్రికెట్ అభిమానులలో భారీ క్రేజ్ కనిపిస్తోంది. ఈ ఉత్సాహం మధ్య, ఆస్ట్రేలియా గడ్డపై వన్డే ఫార్మాట్‌లో ఎప్పుడూ సెంచరీ చేయని ముగ్గురు భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈ జాబితాలో ఒక ఆటగాడు ప్రస్తుతం జరుగుతున్న సిరీస్‌లో ఆడుతుండటం వల్ల ఈసారి ఆ రికార్డును మార్చే అవకాశం ఉంది.**





**రాహుల్ ద్రవిడ్**

భారత మాజీ కెప్టెన్, మాజీ హెడ్ కోచ్ అయిన రాహుల్ ద్రవిడ్ ప్రపంచ క్రికెట్‌లో పెద్ద పేరు. అయినప్పటికీ, ఆస్ట్రేలియాలో వన్డే ఫార్మాట్‌లో సెంచరీ చేయలేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ద్రవిడ్ ఆస్ట్రేలియా గడ్డపై మొత్తం 22 వన్డేలు ఆడి, 666 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ, ఒక్కసారి కూడా ద్రవిడ్ సెంచరీ మార్క్‌ను అందుకోలేకపోయాడు.

**సురేశ్ రైనా**

మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కూడా ఈ జాబితాలో ఉన్నాడు. విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా పేరున్న రైనా కూడా ఆస్ట్రేలియాలో వన్డే సెంచరీ నమోదు చేయలేకపోయాడు. రైనా ఆస్ట్రేలియాలో మొత్తం 15 మ్యాచ్‌లు ఆడి 409 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రైనా 2020లో ధోనీతో కలిసి అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే.

**కేఎల్ రాహుల్**

ఈ జాబితాలో ఉన్న మరో ముఖ్యమైన ఆటగాడు కేఎల్ రాహుల్. అయితే, శుభవార్త ఏమిటంటే, రాహుల్ ఆస్ట్రేలియాతో జరగబోయే ఈ వన్డే సిరీస్లో జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. రాహుల్ ఇప్పటి వరకు ఆస్ట్రేలియాలో 3 వన్డేలు మాత్రమే ఆడి, 101.09 స్ట్రైక్ రేట్‌తో 93 పరుగులు చేశాడు. ఇందులో 76 పరుగుల అత్యధిక స్కోరు ఉంది, కానీ సెంచరీ మాత్రం చేయలేకపోయాడు. రాహుల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉండటం వలన, ఈసారి ఆస్ట్రేలియాలో కనీసం ఒక్క సెంచరీ అయినా సాధించి, ఈ రికార్డును మార్చాలని అభిమానులు ఆశిస్తున్నారు.

**సిరీస్ వివరాలు**

భారత్-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ మొదటి మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరగనుంది. రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ ఓవల్‌లో, మూడో వన్డే అక్టోబర్ 25న సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. ఈ మూడు మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి.

**టీమిండియా స్క్వాడ్**

శుభమన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

# ఆఫ్ఘనిస్తాన్ వన్డే చరిత్రలో రెండో అతిపెద్ద విజయం..

## 200 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ చిత్తు

**ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌పై జరిగిన 3 వన్డేల సిరీస్‌లో సంచలన ప్రదర్శన చేసింది. అబుదాబిలో అక్టోబర్ 14న జరిగిన చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచి, సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇది ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా 5వ వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. చివరి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఏకంగా 200 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అబుదాబిలో ఈ రికార్డు తేడాతో ఓడిపోవడం బంగ్లాదేశ్‌కు ఇదే మొదటిసారి.**

ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయాన్ని అందించడంలో ఇబ్రహీం జద్రాన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జద్రాన్ మొత్తం 213 పరుగులు సాధించాడు. ఈ పరుగులు 71 సగటుతో 14 ఫోర్లు, 3 సిక్సుల సహాయంతో చేశాడు. అయితే, ఈ సిరీస్‌లో జద్రాన్ రెండుసార్లు సెంచరీని కేవలం 5 పరుగుల తేడాతో కోల్పోయాడు. సిరీస్‌లో రెండో, మూడో వన్డేల్లో అతడు 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడటం విశేషం.



చివరి వన్డేలో, ఇబ్రహీం జద్రాన్ (95 పరుగులు), మహ్మద్ నబీ (62 పరుగులు) అద్భుతంగా ఆడటంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. 294 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు కేవలం 27.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 200 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలిచి, సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది.

బంగ్లాదేశ్ పతనాన్ని శాసించిన బౌలర్‌లలో ప్రధానంగా బిలాల్ షామీ ముందున్నాడు. బిలాల్ షామీ 7.1 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌పై వన్డేల్లో 5 వికెట్లు తీసిన మూడో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్‌గా అతడు నిలిచాడు. అతడితో పాటు, స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కూడా 6 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ పతనాన్ని వేగవంతం చేశాడు.

ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే 10 పరుగులు దాటగలిగాడు. ఓపెనర్ సైఫ్ హసన్ ఒక్కడే అత్యధికంగా 43 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు కనీసం డబుల్ డిజిట్ కూడా చేరుకోలేకపోయారు. రన్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ సాధించిన రెండో అతిపెద్ద వన్డే విజయం ఇదే. గతంలో 2024 డిసెంబర్‌లో జింబాబ్వేపై 234 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఆఫ్ఘనిస్తాన్ వరుసగా 5వ వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ఐదు సిరీస్‌లలో బంగ్లాదేశ్‌పై గెలిచిన సిరీస్‌లు రెండు ఉన్నాయి. మిగిలిన సిరీస్‌లు ఐర్లాండ్, సౌతాఫ్రికా, జింబాబ్వేపై సాధించింది.

# రంజీ ట్రోఫీ నేటి నుంచే..



**బెంగళూరు:**

దేశవాళీ అత్యున్నత టోర్నీ రంజీ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. బుధవారం ప్రారంభంకానున్న 2025-26 రంజీ సీజన్‌లో సత్తాచాటేందుకు యువ ఆటగాళ్లు సన్నద్ధమయ్యారు. స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ రెండో రౌండ్ నుంచి అందుబాటులో ఉండటం ఈ సీజన్‌లో ప్రత్యేక ఆకర్షణ. ఈ ఏడాది జులైలో మాంచెస్టర్ టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ విసిరిన బంతి పంత్ పాదానికి తగిలి తీవ్ర గాయం కావడంతో అతను అప్పట్నుంచి మైదానానికి దూరంగా ఉన్నాడు. రంజీ ట్రోఫీలో పంత్ దిల్లీకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవలే కోలుకున్న అతను హైదరాబాద్‌తో తొలి రౌండ్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. గత నెల ఆసియా కప్ ఫైనల్లో పాక్‌పై భారత్‌కు అద్భుత విజయాన్నందించిన తిలక్ వర్మ.. రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టును నడిపించనున్నాడు. తిలక్‌తో పాటు తన్మయ్ అగర్వాల్, తనయ్ త్యాగరాజన్, చామా మిలింద్‌లపై జట్టు ఆశలు పెట్టుకుంది. ఆయుష్ బదోని సారథ్యంలో బరిలోకి దిగనున్న దిల్లీకి నితీశ్ రాణా, నవ్‌దీప్ సైని, యశ్ ధుల్, అనుజ్ రావత్, ప్రియాంశ్ ఆర్య లాంటి స్టార్లు అందుబాటులో ఉన్నారు.

# గంభీర్‌తో కలిసి వెళ్తారన్న వార్తలకు చెక్..

## రోహిత్-విరాట్‌తో ఆస్ట్రేలియాకు కెప్టెన్



**టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు బయలుదేరింది. ఆటగాళ్లందరూ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి విమానం ఎక్కారు. ఈ పర్యటనలో ముఖ్యంగా దృష్టిని ఆకర్షించిన విషయం ఏమిటంటే.. భారత జట్టు కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్టార్ ప్లేయర్‌లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లడం. గిల్, గౌతమ్ గంభీర్‌తో కలిసి సాయంత్రం ఫ్లైట్‌లో వెళ్తారని వచ్చిన ఊహాగానాలకు తెరదించుతూ, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఈ ముగ్గురూ కలిసి కనిపించడంతో అభిమానుల అనుమానాలు తొలగిపోయాయి.**

**ఆస్ట్రేలియాకు బయలుదేరిన భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఇతర కీలక ఆటగాళ్లు ఉన్నారు. శ్రేయస్ అయ్యర్, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్, హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ కూడా వీరితో పాటే ప్రయాణమయ్యారు. ఈ పర్యటన శుభ్‌మన్ గిల్‌కు 28వ భారత వన్డే కెప్టెన్‌గా మొదటి పరీక్ష కానుంది.**

రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ ప్రస్తుతం వన్-ఫార్మాట్ ప్లేయర్‌లుగా ఉన్నారు. వారు %u%20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. వీరిద్దరూ చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో వన్డే మ్యాచ్ ఆడారు. ఆ ఐసీసీ టోర్నమెంట్‌ను రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే భారత్ గెలుచుకుంది. అయితే, ఇప్పుడు రోహిత్ నుంచి వన్డే కెప్టెన్సీని కూడా తీసుకుని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు.

**భారత్-ఆస్ట్రేలియా పూర్తి సిరీస్ షెడ్యూల్**

భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటన అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో మొత్తం 8 మ్యాచ్‌ల వైట్ బాల్ సిరీస్ (వన్డే, టీ20) ఆడనుంది.

వన్డే సిరీస్ షెడ్యూల్ (3 మ్యాచ్‌లు):

మొదటి వన్డే: అక్టోబర్ 19, పర్త్ (ఉదయం 9:00 )

రెండో వన్డే: అక్టోబర్ 23, అడిలైడ్ (ఉదయం 9:00)

మూడో వన్డే: అక్టోబర్ 25, సిడ్నీ (ఉదయం 9:00)

**టీ20 సిరీస్ షెడ్యూల్ (5 మ్యాచ్‌లు):**

మొదటి టీ20: అక్టోబర్ 29, కాన్‌బెర్రా (మధ్యాహ్నం 1:45)

రెండో టీ20: అక్టోబర్ 31, మెల్‌బోర్న్ (మధ్యాహ్నం 1:45)

మూడో టీ20: నవంబర్ 2, హోబర్ట్ (మధ్యాహ్నం 1:45)

నాలుగో టీ20: నవంబర్ 6, గోల్డ్ కోస్ట్ (మధ్యాహ్నం 1:45)

ఐదో టీ20: నవంబర్ 8, బ్రిస్బేన్ (మధ్యాహ్నం 1:45)

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఆబాల గాన సరస్వతి..





తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా సింగర్ రావు బాలసరస్వతి దేవి (97) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతోపాటుగా అనారోగ్యంతో ఆమె గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. 1928లో పుట్టిన ఆమె ఆరేళ్ల వయస్సు నుంచే పాటలు పాడటం మొదలు పెట్టారు. మొదటగా రేడియోలో ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగువారికి పరిచయమయ్యారు.

**గుంటూరులో బాల్యం..**

మద్రాస్‌లో పుట్టిన బాల సరస్వతి, 1934 నాటికి అంటే తన ఐదవ ఏట గుంటూరుకి చేరుకున్నారు.అక్కడ వీరికి 'రత్న మహల్' అనే సినిమా థియేటర్ వుండేది. 1936 నాటికి ఆ థియేటర్‌ని నాటకరంగ స్థలంగా మార్చారు. అక్కడే సరస్వతి కుటుంబం పలు నాటకాలు ప్రదర్శించేవారు. ఆనాటకాల్లో పాటల సన్నివేశాలు వచ్చినప్పుడు సరస్వతి ఆలపించేవారు. గుంటూరులోనే కర్నాటక సంగీతం సాధన చేశారు. కర్నాటక సంగీతంలో ప్రావీణ్యుడైన తండ్రి చొరవతో బొంబాయిలో హిందూస్తానీ సంగీతం కూడా నేర్చుకున్నారు. ఆరో ఏట ఒకసారి నాటకంలో పాటలు పాడుతున్న సరస్వతి గానాన్ని,హెచ్‌ఎంవి కంపెనీ గ్రామఫోన్‌లో రికార్డు చేసింది. ఆకాశవాణి కేంద్రాలు మద్రాసు, విజయవాడ స్టేషన్ల కోసం ప్రారంభగీతం పాడిన రికార్డు కూడా ఆమెదే. చిన్న వయసులో పాటలు పాడుతున్న ఈమెని బాల సరస్వతి అని పిలిచేవారు.

**సినిమాల్లో..**

'సతీ అనసూయ' (1936) సినిమాలో తొలిసారి సరస్వతి పాట పాడారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ అనేక పాటలు ఆలపించారు. దాదాపు రెండువేలకి పైగా పాటలు పాడిన గొప్ప చరిత్ర ఆమెది. తెలుగులో తొలి నేపథ్య గాయని రికార్డు కూడా తనదే. భక్త ధ్రువ, ఇల్లాలు, రాధిక వంటి పలు తెలుగు చిత్రాలతో పాటు తమిళ సినిమాల్లోనూ ఆమె నటించారు.

**వివాహం..**

1944 నాటికి తిరిగి మద్రాసు చేరుకున్న బాలసరస్వతికి కోలంక రాజావారితో వివాహం చేశారు. పెళ్లి తరువాత కూడా తన పాటల ప్రవాహానికి అడ్డురానని మాట ఇచ్చిన భర్త ఆ తరువాత ఆమెపై నిర్బంధం పెట్టారు. సరస్వతి పాడిన హిట్‌సాంగ్స్ గురించి ప్రస్తావిస్తూ తన ఫొటోతో ఓ పత్రికలో అచ్చయ్యింది. ఆ రోజుల్లో అది అవమానంగా భావించిన రాజావారు ఆమె ఇక పాటలు పాడకూడదని షరతు పెట్టారు. పెళ్లి తర్వాత సినిమాల్లో పాడటం మానేశారు. కానీ గొంతు సవరించుకోవడం ఆపలేదు. పుట్టింటికి వచ్చినప్పుడల్లా పాటలు పాడేవారు. ప్రసిద్ధ సంగీత దర్శకులు ఎస్. రాజేశ్వరరావుతో కలిసి ఎన్నో లలిత గీతాలు పాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు, ఆరుద్ర, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బాలాంత్రపు రజనీకాంతారావు రచించిన ఎన్నో గేయాలు రేడియోలో పాడారు . సినారె తెలుగులోకి అనువదించిన మీరాభజన్ గీతాలను ఆలపించారు. కొన్ని లలిత గీతాలను ఎంచుకుని స్వీయ సంగీత దర్శకత్వం వహించి 'రాధా మాధవం' సీడీ విడుదల చేశారు. అలా చివరి వరకు పాడుతూనే ఉన్నారు. బాలసరస్వతి మృతికి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల తెలుగు చిత్రసీమ సంతాపం వ్యక్తం చేసింది.

# అక్టోబర్ 16న గ్రాండ్‌గా 'మిత్ర మండలి' రిలీజ్






హైదరాబాద్ : బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆయన చెప్పిన సంగతులివే..

**అనుదీప్, విజయేందర్ కలిసి ఈ కథను రాసుకున్నారా ?**

అనుదీప్, విజరు, ఆదిత్య హాసన్, కళ్యాణ్ శంకర్ ఇలా అందరూ రూమ్ మేట్స్. ఎవరి ప్రభావం ఎవరి మీద పడింది అన్నది చెప్పడం కష్టం. వీళ్లకున్న పిచ్చే వాళ్లను కలిపినట్టుంది. విజయేందర్ చెప్పిన కథ వింటే.. అనుదీప్ కథను కాపీ కొట్టాడా? అని అనిపించింది. కానీ ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో వివరంగా చెప్పాడు. అప్పుడు నాకు విజయేందర్ సొంత కథే అని అర్థమైంది. బన్నీ వాస్ మిత్రమండలి, విజయేందర్ మిత్రమండలి, ఆర్టిస్టుల మిత్రమండలి, టెక్నీషియన్స్ మిత్రమండలి ఇలా అందరం కలిసి ఈ మూవీని చేశాం.

**'జాతి రత్నాలు' ఇచ్చిన కాన్ఫిడెంట్‌తోనే ఈ మూవీని ఓకే చేశారా ?**

అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మను.

**సోషల్ మీడియాలో వచ్చే నెగెటివ్ కామెంట్లు, క్రింజ్ అనే కామెంట్ల మీద మీ అభిప్రాయం ఏంటి ?**

అవతలి వాళ్లని నవ్వించే ప్రయత్నం చేయడం తప్పు కాదు. కానీ అవతలి వాళ్లని తక్కువ చేసి కామెడీ చేయడమే నా దఅష్టిలో క్రింజ్ అవుతుంది. కొన్ని సార్లు వాదనలు గెలవలేనప్పుడు, మనల్ని ఏమీ చేయలేకపోతోన్నప్పుడు అలాంటి నెగెటివ్ కామెంట్లను చేస్తుంటారు. కొన్ని కొందరికి వర్కౌట్ అవుతుంది.. ఇంకొన్ని కొందరికి వర్కౌట్ కావు.

**ఇప్పుడు ఏ కామెడీ సినిమా వచ్చినా కూడా 'జాతి రత్నాలు'తో పోల్చేస్తున్నారు? మళ్లీ ఇలాంటి జానర్‌లోనే సినిమా ఎందుకు చేస్తున్నారు ?**

'జాతి రత్నాలు', 'మిత్ర మండలి' ఒకేలా ఉండవు. 'జాతి రత్నాలు' తరువాత '35 చిన్న కథ కాదు', 'కోర్ట్' వంటి డిఫరెంట్ చిత్రాలు చేశాను. ఎప్పుడూ ఒకే రకమైన జానర్ చిత్రాల్ని చేయడం నాకు కూడా ఇష్టం ఉండదు. 'జాతి రత్నాలు' టైపులో ఎవరైనా కథ చెబితే కూడా వద్దని అంటాను.

**మీ 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ జరుగుతోందా ?**

విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది. నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే బాగుంటుంది. కానీ కావాలనే ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారు. కించ పర్చాలని, కిందకు తొక్కాలని టార్గెటెడ్‌గా హేట్‌ను వ్యాప్తి చేస్తున్నారు. అలాంటి ద్వేషాన్ని వ్యాప్తి చేసే వాళ్ల కోసం మేం నలుగురు కలిసి ఆ ఫన్నీ వీడియోని చేశాం. అలా టార్గెటెడ్ హేట్రెడ్‌ని స్ప్రెడ్ చేసే వాళ్లు కనీసం సొంత పేరు కూడా పెట్టుకోరు. ఏవేవో పేర్లతో, ఫేక్ ఐడీలతో ఇలాంటి పనుల్ని చేసే వారిని మనం ఏం చేయగలం.

**'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో ఎలాంటి బజ్ ఉంది ?**

'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో మంచి బజ్ ఉంది. అక్కడి వాళ్లు మనకంటే ఎక్కువ డబ్బులు పెట్టి సినిమాని చూస్తుంటారు. మన భాష, మన వాళ్ల మీద ఉన్న అభిమానంతో తెలుగు సినిమాల్ని చూస్తుంటారు. అలాంటి వారందరినీ మా 'మిత్ర మండలి' నవ్విస్తుంది.

**'మిత్ర మండలి' ప్రాజెక్ట్‌లోని నిహారిక ఎన్ ఎం ఎలా వచ్చారు ?**

నిహారిక ఎన్ ఎం తెలుగమ్మాయి కావడం మాకు చాలా సులభతరమైంది. ఆమె మాతో ఎంతో కంఫర్టబుల్‌గా కలిసిపోయారు. మాకు ఆమె పెద్ద ఎస్సెట్‌గా మారారు.

**'మిత్ర మండలి' స్క్రిప్ట్ విన్నప్పుడు ఎలా అనిపించింది ?**

'మిత్ర మండలి' స్క్రిప్ట్ విన్నప్పుడు నేను ఫుల్ ఎంజారు చేశాను. నాకు ఆద్యంతం ఎంటర్టైనింగ్‌గానే అనిపించింది. అందుకే నేను 'మిత్ర మండలి'కి ఓకే చెప్పాను. నేను విన్నప్పుడు ఏం అనుకున్నానో.. తెరపైకి కూడా అదే వచ్చింది. అందుకే నేను అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాను.

**"మిత్ర మండలి' ఆడియెన్స్‌కి నచ్చకపోతే.. నా నెక్స్ట్ సినిమాని చూడకండి' అని అంత పెద్ద స్టేట్‌మెంట్ ఎందుకు ఇచ్చారు ?**

'మిత్ర మండలి' మీద నాకున్న నమ్మకంతోనే అలా అన్నాను. నాని అన్నకి 'కోర్ట్' మీద ఉన్న నమ్మకంతో ఈవెంట్‌లో అలా చెప్పారు. నాక్కూడా నా 'మిత్ర మండలి' మీద అంతే ప్రేమ, నమ్మకం ఉంది. అందుకే అలా అన్నాను. అంతే కానీ మిగతా చిత్రాల్ని తక్కువ చేయాలనే ఉద్దేశం నాకు లేదు.

**మీ చేతిలో ప్రస్తుతం ఎన్ని ప్రాజెక్టులు, ఎన్ని డిఫరెంట్ కథలు ఉన్నాయి ?**

ప్రస్తుతం నా దగ్గరకు చాలా డిఫరెంట్ కథలు వచ్చాయి. అందులో 'ప్రేమంటే' అనే మూవీ షఉటింగ్ జరుగుతోంది. మరో రెండు కథలు నాకెంతో నచ్చాయి. వాటికి సంబంధించిన ప్రకటన త్వరలోనే జరుగుతుంది.

**'మిత్ర మండలి'లో కథ ఎలా ఉంటుంది ?**

'మిత్ర మండలి'లో ఎవ్వరినీ ఉద్దేశించి కథను రాసుకోలేదు. ఓ ఫిక్షనల్ క్యాస్ట్ నేమ్ పెట్టి చాలా సెటైరికల్‌గా తీశాం. ఏ ఒక్క కులం మీదనో సెటైర్ వేస్తున్నట్టుగా అనిపించదు. ఇది మమ్మల్నే అన్నట్టు ఉందే? అని అనిపిస్తే మాత్రం మేం ఏమీ చేయలేం (నవ్వుతూ). ఎవ్వరి మనోభావాల్ని దెబ్బ తీసేలా మాత్రం మా చిత్రం ఉండదు. అందరినీ నవ్వించేలా, ఆకట్టుకునేలా మా సినిమా ఉంటుంది.

**'మిత్ర మండలి' ప్రీమియర్స్‌తో మీరేమైనా ఒత్తిడిగా ఫీలవుతున్నారా ?**

'మిత్ర మండలి'తో పాటుగా మరో మూడు సినిమాలు వస్తున్నాయి. ఇక ప్రీమియర్ వేస్తుండటంతో మేం ముందుగా వస్తున్నట్టు అయింది. మా మూవీ రిజల్ట్ కూడా ముందే వస్తుంది. అయినా ఈ నిర్ణయం బన్నీ వాస్ అండ్ టీం తీసుకున్నదే. ప్రీమియర్లు మాకు ప్లస్ అవుతాయనే అనుకుంటున్నాను. మేం ఎంత చెప్పినా కూడా చివర్లో ఆడియెన్స్ ఇచ్చే ఫలితమే ఫైనల్ అవుతుంది. అంత వరకు మాత్రం మాకు మీడియా సపోర్ట్ చేయాలి. కఅతజ్ఞతలు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు.

## చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్

# కొట్టేసిన కేరళ బ్యూటీ

**'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరు-బాబీ కాంబోలో మరో భారీ యాక్షన్ చిత్రం**

**నవంబర్ 5న లాంఛనంగా పూజ కార్యక్రమాలు**

**మెగాస్టార్‌తో జోడీ కట్టనున్న యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్**



'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడుతుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

## ఆడకపోయినా ఆ మూడు

# సినిమాలంటేనే ఇష్టం: రవితేజ

**రవితేజ తాజా చిత్రంగా 'మాస్ జాతర' - ఈ నెల 31వ తేదీన థియేటర్లలో విడుదల**

**ఆరంభంలో ఎవరూ వేషాలు ఇవ్వలేదన్న రవితేజ**

**తనకి కాన్ఫిడెన్స్ లెవెల్స్ ఎక్కువని వెల్లడి**



రవితేజ .. ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా వచ్చి, అంచలంచెలుగా ఎదిగిన హీరో. తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్న స్టార్. అలాంటి రవితేజ తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'మాస్ జాతర' సిద్ధమవుతోంది. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రవితేజ జోడీగా శ్రీలీలే సందడి చేయనుంది. 'ధమాకా' బ్లాక్ మాస్టర్ తరువాత ఇద్దరూ కలిసి చేసిన సినిమా ఇది. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 31వ తేదీన విడుదల కానుంది. ఈ ఈ సినిమా ప్రమోషన్స్ లో రవితేజ బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన కెరియర్ గురించిన విషయాలను పంచుకున్నారు. " నేను యాక్టింగ్ వైపు చేసిన ప్రయాత్నాలు ఫలించలేదు. అర్హత లేని వాళ్లకి సిఫార్సులతో వేషాలు వెళ్లడం చూశాను. ఇలా అయితే కష్టమేనని అనుకుని, డైరెక్షన్ వైపు వెళ్లాను. హీరోను కావాలని ఎప్పుడూ అనుకోలేదు గానీ, ఎప్పటికైనా నటుడిగా మంచి గుర్తింపు పొందుతాననే నమ్మకం బలంగా ఉండేది" అని అన్నారు. " నేను చేసిన పాత్రలలో 'ఈగల్' సినిమాలోని పాత్ర నాకు చాలా ఇష్టం. కాకపోతే ఆ సినిమా సరిగ్గా ఆడలేదు. కాస్త తేలికపాటు స్క్రీన్ ప్లేతో చెప్పి ఉంటే బాగుండేదని అనిపించింది. ఇక నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్' అంటే నాకు చాలా ఇష్టం. మంచి ఫీల్ ఉన్న ఈ సినిమా సరిగ్గా ఆడలేదు. అయితే ఆ తరువాత కాలంలో క్లాసిక్ గా మార్కులు కొట్టేసింది. 'నేనింతే' సినిమా కూడా చాలా బాగుంటుంది. కానీ అది కూడా ఆడలేదు. ఆడకపోయినా నా ఫేవరేట్ సినిమాల జాబితాలో ఈ మూడూ ఉంటాయి" అని చెప్పారు.

# 'సంబరాల ఏటిగట్టు' గ్లింప్స్ విడుదల



కథానాయకుడు సాయి దుర్గాతేజ్ నటించిన సినిమా 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ బాగా ఆకట్టుకునేలా ఉన్నాయి. సాయితేజ్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు గ్లింప్స్‌ను నిర్మాతలు విడుదల చేశారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నారు. గ్లింప్స్‌ని బట్టి చూస్తే మాస్‌యాక్షన్ మూవీ అని క్లారిటీ వచ్చింది. అయితే విజువల్స్ అన్నీ 'కేజీఎఫ్'లో నరాచీని గుర్తుచేసేలా కనిపించాయి. సాయితేజ్ బాడీ బిల్డింగ్ అవతార్‌లో కనిపించారు. గ్లింప్స్‌లోనూ కథ ఎలా ఉండబోతుందనే రివీల్ చేశారు. లెక్క ప్రకారం గత నెలలోనే సినిమా రిలీజ్ చేస్తామని చాన్నాళ్ల క్రితం ప్రకటించారు. కానీ షఉటింగ్ ఆలస్యమైన కారణంగా సినిమా విడుదల కాలేదు. తాజాగా గ్లింప్స్‌లో కూడా మూవీ రిలీజ్ డేట్ ఇవ్వలేదు. సినిమా ఏ తేదీన విడుదల చేస్తామనేది త్వరలో వెల్లడిస్తామని నిర్మాతలు చెబుతున్నారు.

# మేనల్లుడు సాయి దుర్గా తేజ్ బర్త్‌డే.. మామ పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్



టాలీవుడ్ యువ కథానాయకుడు, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఓ అభినందన సందేశాన్ని పోస్ట్ చేశారు. మేనల్లుడిపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయన వ్యక్తిత్వాన్ని, పని పట్ల అంకితభావాన్ని కొనియాడారు. "యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ పవన్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'కష్టే ఫలి' అనే మాటను సాయి తేజ్ చిత్తశుద్ధితో ఆచరిస్తాడని, చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి నేటి వరకు అదే తపనతో పనిచేస్తున్నాడని ప్రశంసించారు. నటుడిగానే కాకుండా సామాజిక స్పృహ కలిగిన బాధ్యతాయుతమైన పౌరుడిగా తేజ్‌ను ఆయన అభినందించారు. వర్తమాన అంశాలపై స్పందిస్తూ రహదారి భద్రత, సోషల్ మీడియాలో నెలకొన్న ప్రతికూల ధోరణులపై సాయి తేజ్ ప్రజలను చైతన్యపరచడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కథానాయకుడిగా మరిన్ని గొప్ప విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తన సందేశాన్ని ముగించారు. పవన్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339